లక్షలు వెచ్చించారు.. వదిలేశారు

- అలంకారప్రాయంగా మోత్కూరు వ్యవసాయ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్
- రూ.46లక్షలతో 10మడిగల నిర్మాణం
- ఏడాది కాలంగా నిరుపయోగం
- నెలకు సుమారు రూ.లక్ష ఆదాయం కోల్పోతున్న వైనం


అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న మడిగెలు

మోత్కూరు : మండలంలోని వ్యవసాయ మార్కెట్‌కు అదనపు ఆదాయం కల్పించడానికి ప్రభుత్వం మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టింది. కాంప్లెక్స్ నిర్మాణం లక్షలు వెచ్చించి చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా నిర్వహణను గాలికివదిలేశారు. దీంతో రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న చందంగా మారింది. ప్రభుత్వ శాఖలు తమకు ఆదాయాన్ని కల్పించే ఓనర్లను ఏర్పాటు చేసుకొని వాటిని వినియోగించలేకపోతున్నారు. అందుకు నిదర్శనమే మోత్కూరు వ్యవసాయ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్. ఈ మార్కెట్ పరిధిలోకి మోత్కూరుతో పాటు ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మోటకొండూర్ మండలాలు వస్తాయి. మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం మెయిన్‌రోడ్డు వెంట నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ (మడిగెలు) ఏడాది కాలంగా వృథాగా ఉన్నాయి. మార్కెట్ ఆదాయం కోసం రూ.46లక్షల అంచనా వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ పది మడిగలను నిర్మించారు. నిర్మించినా సంవత్సరం వృథాగా ఉన్నాయి. దీంతో ఫిబ్రవరి 17, 2022న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేతుల మీదుగా మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. కాని నేటికి వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారు. మున్సిపల్ కేంద్రంలోని భువనగిరి రోడ్డు వైపు మార్కెట్ ఎదురుగా అద్దె గదుల కొరత తీవ్రంగా ఉంది. ఈ ప్రాంతంలో మార్కెట్ మడిగలను అద్దెకు ఇస్తే పెద్ద ఎత్తున డిమాండ్ పెరగనుంది.

పట్టణంలో మడిగెల కొరత..

ఇటీవల పట్టణంలో ప్రధాన రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో దుకాణదారులు రోడ్డు వెడల్పులో భాగంగా తమ దుకాణాలను నిబంధనల మేరకు తొలగించుకొని పునఃనిర్మాణాలు చేస్తున్నారు. దీంతో మడిగల కొరత తీవ్రంగా ఏర్పడుతుంది. మార్కెట్ మడిగలను అద్దెకు ఇస్తే పెద్ద ఎత్తున పోటీ పడి తీసుకోవడానికి దుకాణదారులు, వ్యాపారదారులు ఉత్సాహంగా ఉన్నారు. వాటి డిమాండ్‌ను బట్టి ప్రస్తుతం నిర్మించిన మడిగలపై మొదటి అంతస్తులో మరో పది మడిగలు నిర్మించి మరింత ఆదాయాన్ని పొందే అవకాశాలు ఉన్నప్పటికీ పాలకవర్గం, అధికారులు శ్రద్ధ వహించకపోవడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. మార్కెట్ మడిగకు నెలకు సుమారు రూ.7వేల వరకు అద్దె వచ్చే అవకాశం ఉంది. అంటే నెలకు సుమారు రూ.లక్ష వరకు ఆదాయం మార్కెట్‌కు కలుగనుంది. మార్కెట్ వద్ద నిర్మించిన మడిగలు వ్యాపార పరంగా అనుకూలంగా ఉండటంతో చాలా మంది వ్యాపారులు మడిగల అద్దె కోసం పోటీ పడే అవకాశం ఉంది. వేలం పాటలు నిర్వహించి మార్కెట్‌కు ఆదాయం చేకూరేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

మడిగలు అద్దెకు ఇవ్వాలి



మార్కెట్ వద్ద నిర్మించిన మడిగలు అద్దెకు ఇవ్వాలి. అద్దెకు ఇచ్చి వినియోగంలోకి తీసుకరావడంతో మార్కెట్‌కు ఆదాయం వస్తుంది. వేలం పాటల ద్వారా చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు నడిపించే వారికి మొదటి ప్రాధాన్యత కల్పించాలి.

– పోచం సోమయ్య, మోత్కూరు

నెలాఖరు లోపు వేలం



నూతనంగా నిర్మించిన మడిగలకు ఈ నెలాఖరులోపు వేలం పాటలు నిర్వహిస్తాం. షాపింగ్ కాంప్లెక్స్, అలాట్‌మెంట్ కమిటీకి జేడీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. జేడీ సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తాం. పాలకవర్గం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. రిజర్వేషన్ల ప్రకారం మడిగలకు వేలం పాటలు వేస్తాం.

– ఏదుళ్ల వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కార్యదర్శి

క్లుప్తంగా

కలెక్టరేట్ ఎదుట కార్మికుల దీక్ష


దీక్ష చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

భువనగిరిటౌన్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్‌అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ కార్మికులు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయిగా ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్షలో యూనియన్ నాయకులు బందెల భిక్షం, యాదగిరి, బాబు, రమేష్, శ్రీశైలం, పరమేశ్, సలీం, శంకర్, ఎల్లేష్ ఉన్నారు.

తిరుమలనాథుడికి అభిషేకం


పూజలు చేస్తున్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి మంగళవారం ఉదయం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారసింహ చార్యులు సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తులకు ద్రవిడ వేధ పారాయణంతో అధ్యయన ఉత్సవాలు, ప్రబంధ సేవాకాలం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మచ్చ శ్రీనివాస‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంతా శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళిగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కోర్ కమిటీ ఎన్నిక


భారత లవకుమార్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీని మంగళవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. కోర్‌కమిటీ కన్వీనర్‌గా భారత లవకుమార్, మెంబర్లుగా మోటె రజిత రాజు, భోగ భానుమతివిష్ణు, సూరెపల్లి రమేష్, బండారు ప్రకాశ్‌రెడ్డి, రావుల జంగయ్య, కుక్క కుమార్, బిజిలి కుమార్, మైల గిరిజ, మంగళపల్లి రాజారమేశ్, కడవేరు వెంకటేశ్, కర్నాటి బాలరాజు, యాదగిరి, శేఖర్, సుధాకర్‌రెడ్డి, పాండు, శంకర్, వెంకటేశ్, మల్లారెడ్డి, బాల్‌రెడ్డిని నియమించారు.

భక్తిభావం కలిగిఉండాలి

రామన్నపేట : ప్రజలు భక్తిభావాన్ని కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో జరిగిన శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకల్లో వారు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారి వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, జెల్ల వెంకటేశం, సాల్వేరు అశోక్, జమీరొద్దిన్, ఎజాజ్, అక్రం, కోట సుధాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధించాలి

భువనగిరిటౌన్ : పదోతరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాద్ ఉల్ ముస్లిమీన్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తికార్‌ఫహీం అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు.

మండలంగా ప్రకటించాలి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని ఎంపీటీసీ సామ రాంరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వేములకొండలో నిరసన తెలిపి ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విన్నవించుకున్నామని, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో బోడ లక్ష్మీబాలయ్య, ఆకుల వెంకన్న, సుదర్శన్, భిక్షపతి, రవీందర్, రమేష్, రామనర్సింహ, మోహన్, రామలక్ష్మయ్య ఉన్నారు.

నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులను పూర్తి చేసి నియోజకవర్గాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో ప్రజలు తీసుకున్న మంచి నిర్ణయంతో ఈ ప్రాంత స్వరూపం మారనుందన్నారు. మంగళవారం మండలంలోని కాట్రేవు, ఆరెగూడెం, గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డిగూడెం, దామెర గ్రామపంచాయతీల్లో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇటీవల ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెనుకబాటుకు గురైన నియోజకర్గాన్ని ముందు వరుసలో నిలుపడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు బచ్చ రామకృష్ణ, మునగాల ప్రభాకర్‌రెడ్డి, బాతరాజు సత్యం, ముద్దం సుమిత్రసత్తయ్య, నారెడ్డి అండాలు, ఎంపీటీసీ బోయ ఇందిర, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, యువత అధ్యక్షుడు నారెడ్డి అభినందన్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు యాదయ్య, జాల మమత, మల్లేష్, లింగస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.293.40కోట్లు మంజూరు : ఎమ్మెల్యే

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఉపఎన్నికల తర్వాత రూ.293.40కోట్ల నిధుల మంజూరయ్యాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దామెర గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి రూ.50కోట్లు మంజూరు కావాల్సి ఉందన్నారు. అదే విధంగా పీఆర్ లింకురోడ్ల విస్తరణకు సంబంధించి రూ.175కోట్ల నిధులు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. త్వరలోనే చౌటుప్పల్‌కు వంద పడకల ఆసుపత్రి వస్తుందని తెలిపారు. శివన్నగూడెం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇళ్ల స్థలాల కోసం శివన్నగూడెం –అంతంపేట నడుమ 90ఎకరాల భూమిని సేకరణ చేస్తున్నామన్నారు. 11వందల మందికి 240గజాల చొప్పున స్థలాలు కేటాయిస్తామన్నారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ నారెడ్డి అండాలు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, యువత మండల అధ్యక్షుడు నారెడ్డి అభినందన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

భువనగిరి : భువనగిరి జోన్ పరిధిలో మూడో రోజైన మంగళవారం కూడా పోలీసులు వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 17మండలాల పరిధిలో నంబర్ ప్లేట్లు లేకుండా, నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ వంటి వాటిని గుర్తించి మొత్తం 2కేసులు నమోదు చేసి 101వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు.

జోడో యాత్రను జయప్రదం చేయాలి


భువనగిరిటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో ఈ నెల 16న చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన ముఖ్య కార్యాకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో తిరిగే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, బీసుకుంట్ల సత్యనారాయణ, బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహ, సలావుద్దీన్, వెంకటేష్, శ్రీను, ఆదినారాయణ, తహేర్, బాలరాజు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

భూదాన్‌పోచంపల్లి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన 30 మంది మాజీ సర్పంచ్ బాలెం మల్లేశ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, నాయకులు భారత వాసుదేవ్, కందాల రఘుమారెడ్డి, గునిగంటి రమేష్, బండారు ప్రకాశ్‌రెడ్డి, భోగ విష్ణు, మెరుగు శశికళ, మోటె రాజు, కుక్క కుమార్, కీర్తి సంజీవ, కట్కూరి పాండు, అనిల్, బొడిగె శంకరయ్య, సాయి, కృష్ణారెడ్డి, రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ధర్నా


ధర్నా చేస్తున్న గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామపరిధిలో గల రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం హెజీలో ల్యాబ్ పరిశ్రమ ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పగిళ్ల స్వప్న రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలుష్యనివారణకు కట్టుబడి ఉంటామని కంపెనీల యజమానులు ఇటీవల తహసీల్దార్ ఎదుట రాతపూర్వకంగా హామీ ఇచ్చారని, కాని నిబంధనలు ఉల్లంఘించి రాత్రివేళలో యథావిధిగా రసాయన వాయివులను వదులుతుండటంతో దోతిగూడెం, అంతమ్మగూడెం, జిబ్లక్‌పల్లి గ్రామాల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కంపెనీల కాలుష్యంతో పాడి పంటలపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. నిబంధనలు అతిక్రమించే కంపెనీలపై చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని, లేనిచో కంపెనీలను ఇక్కడ నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముద్దం మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్‌రెడ్డి, మందాడి మహేందర్‌రెడ్డి, గుర్రం బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, బాలెం మల్లయ్య, యాదిరెడ్డి, నర్సింహ, కృష్ణయ్య, శ్రీశైలం, పక్కీర, శ్రీకాంత్, లింగస్వామి, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం


రామన్నపేట : కుంకుడుపాములలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్ యాదిరెడ్డి

రామన్నపేట : అంధత్వ నివారణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కంటివెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతిఒక్కరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కుంకుడుపాముల సర్పంచ్ బొక్క యాదిరెడ్డి, ఎంపీటీసీ ఏనుగు పుష్పా వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కుంకుడుపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.లావణ్య, వైద్యాధికారి అశ్వినికుమార్, చాందస్విని పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌తో పాటు ప్రజలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జింక జంగయ్య, కోఆప్షన్‌సభ్యుడు షేక్ అఫ్జల్, సుర్వి సత్యనారాయణ, సుర్వి శివకుమార్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొడిగె మల్లయ్య, నర్సింహ, హెల్త్ సూపర్‌వైజర్ అరుంధతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


మోత్కూర్ : నంబర్లు వేస్తున్న అధికారులు


యాదగిరిగుట్ట : యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నంబర్లు వేస్తున్న అధికారులు

రామన్నపేట : నేటినుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు శ్రీహిందూ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో ప్రథమ సంవత్సరానికి చెందిన 378మంది, ద్వితీయ సంవత్సరానికి చెందిన 413మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. చీఫ్ సూపరింటెండెంట్లుగా బి.సంజీవరెడ్డి, కె.నర్సింహారెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా భాగ్యలక్ష్మి, గట్టు మల్లయ్య వ్యవహరించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఎస్ఐ ఎం.లక్ష్మయ్య ఆదేశించారు.

చౌటుప్పల్ : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నేటి (బుధవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. ఇందుకు సంబంధించి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల, బాలికల గురుకులం, గాయత్రి, మాతృశ్రీ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 1500, ద్వితీయ సంవత్సరానికి 1470 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

మోత్కూరు : రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మోత్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏ,బీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు తెలుగు పరీక్షకు ఏ కేంద్రంలో 248 మంది, బీ కేంద్రంలో 317 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఏ కేంద్రం చీఫ్ కస్టోడియన్‌గా ఏజీఆర్ ప్రభా జస్టిస్, బీ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌గా ఈ.గణేష్‌కుమార్‌ను బోర్డు అధికారులు నియామకం చేశారు. పరీక్షల భయం దూరం చేయడానికి గాను టోల్‌ఫ్రీ నంబర్ 14416ను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభా జస్టిస్ తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు మోడల్‌స్కూల్‌లో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు కోట విజయభాస్కర్‌రెడ్డి, నరేశ్‌కుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 150 మంది, మోడల్‌స్కూల్‌లో 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు.

యాదగిరిగుట్ట : ఇంటర్మీడియట్ పరీక్షల్లో నిమిషం ఆలస్యమైన సెంటర్‌లోకి అనుమతి లేదని చీఫ్ సూపరింటెండెంట్ కరుణాకర్‌రెడ్డి, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ బి.పృథ్వీరాజ్ అన్నారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సెంటర్‌ను పరిశీలించి, గదుల్లో హాల్‌టిక్కెట్ నంబర్లను పరిశీలించారు. యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు పరీక్షకు 177మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

సంస్థాన్ నారాయణపురం : నేటి నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అధికారులు మంగళవారం ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 113, ఆదర్శ పాఠశాల నుంచి 172, సర్వేల్ గురుకుల కళాశాల నుంచి 155 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

లాభసాటి పంటలను సాగు చేయాలి


మాట్లాడుతున్న ఏడీఏ బి.వెంకటేశ్వరావు

ఆత్మకూరు(ఎం) : రైతులు వరితో పాటు లాభసాటి పంటలను సాగు చేయాలని ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పల్లెపహాడ్, పల్లెర్ల, కూరెల్ల, కప్రాయపల్లి రైతువేదికల్లో జరిగిన రైతు శిక్షణలో పాల్గొని మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుతో 30సంవత్సరాల పాటు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కప్రాయపల్లి సర్పంచ్ సామ వరలక్ష్మి, ఏఓ ఎస్.శిల్ప, ఏఈఓలు కావ్యశృతి, మనీషా, స్వప్న, క్రాంతికుమార్, సౌమ్య పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి దోపోత్సవంతో ముగిశాయి. రామలింగేశ్వర స్వామి కల్యాణం హోలీ పండుగ రోజు కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, ఉపాధ్యక్షులు యాదయ్య, కృష్ణయ్య, యాదగిరి, వెంకన్న, శ్రీను ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు కోడెదూడల వేలం

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగభస్వేశ్వర స్వామి ఆలయ మొక్కుబడి కోడె దూడల బహిరంగ వేలం బుధవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

పశువుల సంత వేలం వాయిదా

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలో గల పశువుల సంత వేలాన్ని ఉజ్జాయింపు ధర రాకపోవడంతో తిరిగి ఈనెల 18న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అలివేలు మంగళవారం తెలిపారు. వేలంలో సర్పంచ్ లతరాజేష్, వైస్‌ఎంపీపీ గణేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

బీబీనగర్ : మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీభ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ మునిరాజేల కల్యాణమహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, యాదవుల పాల్గొని పూజలు నిర్వహించారు.

ఘనంగా బీరప్పస్వామి కల్యాణం

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని సాధువెల్లి గ్రామంలో బీరప్ప పండుగ ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీరప్పస్వామి కల్యాణం వైభవంగా కుల పెద్దలు జరిపించారు.

16లోపు దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్ : సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యాసంవత్సరం 5వ తరగతి ప్రవేశానికి ఈనెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ బాలికల గురుకుల ప్రిన్సిపల్ ఓ.స్వర్ణలత్నం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 04వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందని తెలిపారు. రూ.100 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మోత్కూరు : గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని మోత్కూరు ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల భిక్షమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలి

వలిగొండ : వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలంగాణ రెండోదశ ఉద్యమకారులకు అవకాశం ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

హెచ్ఐవీపై అవగాహన సదస్సు

రామన్నపేట : మండలంలోని వెల్లంకిలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం చైల్డ్ ఫండ్ ఇండియా ఎన్జీఓ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో లింక్‌వర్కర్ బాలజ్యోతి, డాక్టర్ నరేంద్ర పీహెచ్ఎన్ రమణమ్మ, డీఆర్‌పీ భిక్షమయ్య, సూపర్‌వైజర్ జయకుమార్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

తుర్కపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై కళాబృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీసీ గౌతమ్, శ్రీరాములు, జాగృతి కళా బృందం ఇన్‌చార్జ్ బండ్ల కృష్ణ, నిఖిల్ పాల్గొన్నారు.

అర్హులకు పెన్షన్ అందించాలి

గుండాల : అర్హులైన పేదలందరికీ పెన్షన్ మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట కొమురయ్య, భిక్షం, శ్రీశైలం తదితరులున్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

బీబీనగర్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీపద్మావతిశ్రీనివాస్, ఈఓ నరేందర్‌రెడ్డి, ధర్మకర్తలు సోం రమేష్, అశోక్ కుమార్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల, జలాల్‌పూర్, పెద్దపర్వతాపూర్, లక్ష్మితండాలలో మంగళవారం టీబీ వ్యాధి నివారణ చర్యలపై వైద్య బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ శ్రావణ్‌కుమార్, డాక్టర్ శ్రావణి, ఎంపీహెచ్ఏఎఫ్ రేణుక, హరిత, ఏఎన్ఎంలు రేణుక, హరిత తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామంలో మంగళవారం ఆరోగ్యమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు టీబీ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంటి రాములు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మండలంలోని బస్వాపురంలో ఆరోగ్య మేళాలో భాగంగా టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, మైమూన, అంగన్‌వాడీ టీచర్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఐలూ ఆవిర్భావ వేడుకలు

రామన్నపేట : మండల కేంద్రంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లాయర్స్ కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, కొత్తగా న్యాయవాద వృత్తి చేపట్టిన యువకులకు నెలకు రూ.10వేల నగదు ప్రోత్సాహకం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అక్కెనపల్లి వాసుదేవ రావు, దూశర్ల నరేందర్‌రావ్, ఐలూ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, రవీందర్, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

తుర్కపల్లి : పంటలు నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వాసాలమర్రిలో చెరువు కింద పంట పొలాలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు లింగయ్య, వెంకటేశం, లక్ష్మి, భాస్కర్, దుర్వాసులు, రాములు ఉన్నారు.

కూలీలకు పనులు కల్పించాలి

ఆత్మకూరు(ఎం) : ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామస్థాయిలో కూలీలకు పనులను కల్పించాలని ఎంపీడీఓ బి.యాదగిరి అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి సిబ్బందికి సిమ్‌కార్డులను అందజేసి ఆయన మాట్లాడారు. ప్రతిరోజు కూలీల హాజరు మొబైల్ ద్వారా పంపాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రమేష్, టీఏలు యాదిరెడ్డి ఉన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


వలిగొండ : పులిగిల్ల ప్రభుత్వ పాఠశాలలో..


మోటకొండూర్ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు


భువనగిరి : బీఎన్ తిమ్మాపురంలో..

భువనగిరి : మండలంలోని బీఎన్ తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల, వడపర్తి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉషారాణి, గుర్రం రాజు, వడపర్తి గ్రామసర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్క రోజు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. కనబరిచిన విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన దాత ఉప్పలంచి సత్యనారాయణ గుప్త సహకారంతో బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రఘురాంరెడ్డి, దానయ్య, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణయ్య, సత్యనారాయణ, శ్రీను, పురుషోత్తం, ఆసియాసుల్తానా, అఫ్జల్‌ఉన్నిసాబేగం, అండాలు, వినోద్‌కుమార్, విశ్వరూపం, రవీందర్ ఉన్నారు.

వలిగొండ : మండలంలోని పులిగిల్ల జెడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పిల్లలకు బోధన చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.